15-09-2024 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 31-12-2001 మధువనం

"ఈ కొత్త సంవత్సరములో సఫలతా భవ అన్న వరదానము ద్వారా బాబా మరియు స్వయము యొక్క ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి"

ఈ రోజు నవయుగ రచయిత తమ మాస్టర్ నవయుగ రచయితలైన పిల్లలతో కొత్త సంవత్సరాన్ని జరుపుకునేందుకు వచ్చారు. కొత్త సంవత్సరాన్ని జరుపుకోవటము, దీనినైతే ప్రపంచములో అందరూ చేస్తారు. కానీ మీరందరూ నవ యుగాన్ని తయారుచేస్తున్నారు. నవయుగము యొక్క సంతోషము పిల్లలు ప్రతి ఒక్కరిలోనూ ఉంది. నవయుగము ఇప్పుడు ఇక రానున్నది అని మీకు తెలుసు. ప్రపంచములోనివారి కొత్త సంవత్సరము ఒక్క రోజు జరుపుకునేది మరియు మీ అందరి నవయుగము పూర్తి సంగమయుగమంతా జరుపుకునేది. కొత్త సంవత్సరములో సంతోషాన్ని జరుపుకుంటారు, ఒకరికొకరు కానుకలను ఇచ్చుకుంటారు. ఆ కానుకలు కూడా ఎటువంటివి! కొద్ది సమయము కొరకు ఆ కానుకలు ఉంటాయి. నవయుగ రచయిత అయిన బాబా పిల్లలైన మీ అందరికీ ఏ కానుకను తీసుకువస్తారు? బంగారు కానుక, ఈ బంగారు కానుకలో అనగా బంగారు యుగములో అంతా స్వతహాగానే బంగారంగా అయిపోతుంది, కొత్తగా అయిపోతుంది. కొద్ది సమయము తర్వాత కొత్త సంవత్సరము ప్రారంభమవుతుంది కానీ అంతా కొత్తగా అయిపోదు. మీ నవయుగములో ప్రకృతి కూడా కొత్తదిగా అవుతుంది. ఆత్మ కూడా కొత్త వస్త్రాన్ని (శరీరాన్ని) ధరిస్తుంది. ప్రతి వస్తువు కొత్తదిగా అనగా సతోప్రధానముగా, బంగారు యుగానికి చెందినదిగా ఉంటుంది. కనుక కొత్త సంవత్సరాన్ని జరుపుకుంటూ మీ మనసులో, బుద్ధిలో కొత్త యుగమే గుర్తుకు వస్తూ ఉంది. కొత్త యుగము గుర్తుంది కదా, లేక ఈ రోజున కొత్త సంవత్సరము గుర్తుందా?

బాప్ దాదా ముందుగా నవయుగానికి శుభాకాంక్షలను ఇస్తున్నారు, తరువాత దానితోపాటు కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలను ఇస్తున్నారు, ఎందుకంటే మీరందరూ కొత్త సంవత్సరాన్ని జరుపుకునేందుకు వచ్చారు కదా! జరుపుకోండి, బాగా జరుపుకోండి. బాప్ దాదా ద్వారా లభించిన అవినాశీ కానుక ఏదైతే ఉందో దాని అవినాశీ శుభాకాంక్షలను జరుపుకోండి. సదా ఒకరికొకరు శుభ భావన యొక్క శుభాకాంక్షలను ఇచ్చుకోండి. ఇవే సత్యమైన శుభాకాంక్షలు. శుభాకాంక్షలను తెలిపినప్పుడు స్వయం కూడా సంతోషపడతారు మరియు ఇతరులు కూడా సంతోషపడతారు. మరి సత్యమైన హృదయము యొక్క శుభాకాంక్షలు ఏమిటంటే - ఇతరుల పట్ల హృదయపూర్వకంగా శుభ భావన, శుభ కామనల శుభాకాంక్షలు. శుభ భావన అనేది ఎటువంటి శ్రేష్ఠమైన శుభాకాంక్షలంటే ఏ ఆత్మకు ఎటువంటి భావన ఉన్నా సరే, మంచి భావన మరియు మంచి భావము లేకపోయినా సరే, మీ శుభ భావన వారి భావాన్ని కూడా మార్చగలదు, స్వభావాన్ని కూడా మార్చగలదు. మామూలుగా కూడా స్వభావము అన్న మాటకు అర్థమేమిటంటే - స్వ (ఆత్మ) యొక్క భావము అనగా శుభ భావము. ప్రతి సమయము, ప్రతి ఆత్మకు ఈ అవినాశీ శుభాకాంక్షలనే ఇస్తూ వెళ్ళండి. మీకు ఎవరు ఏం ఇచ్చినా సరే, మీరు అందరికీ శుభ భావనను ఇవ్వండి. అవినాశీ ఆత్మ యొక్క అవినాశీ ఆత్మిక స్థితిలో స్థితియై ఉండటం ద్వారా ఆత్మ తప్పకుండా పరివర్తన అయిపోతుంది. మరి ఈ కొత్త సంవత్సరములో ఏ విశేషతను చేస్తారు? స్వయములో కూడా, సర్వులలో కూడా మరియు సేవలో కూడా? కొత్త సంవత్సరము అన్న పేరు ఉన్నప్పుడు ఏదైనా నవీనతను చేస్తారు కదా! మరి ఏ నవీనతను చేస్తారు? ప్రతి ఒక్కరూ తమ నవీనతకు చెందిన ప్లాన్ ను తయారుచేసారా లేక ఇప్పుడు కేవలం కొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారా? మిలనాన్ని జరుపుకున్నారు, కొత్త సంవత్సరాన్ని జరుపుకున్నారు, నవీనతకు సంబంధించి ఏ ప్లాన్ ను తయారుచేసారు?

బాప్ దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ ఈ సంవత్సరము కోసం విశేషంగా ఈ సూచనను ఇస్తున్నారు - సమయమనుసారముగా ఇప్పుడు పిల్లలందరినీ, వారు ఇక్కడ సాకారములో సమ్ముఖంగా కూర్చుని ఉన్నా, లేక దేశ-విదేశాలలో విజ్ఞాన సాధనాల ద్వారా వింటున్నా, చూస్తున్నా, బాప్ దాదా కూడా అందరినీ చూస్తున్నారు. అందరూ చాలా ప్రశాంతముగా, ఆనందముగా చూస్తున్నారు. కనుక విశ్వములోని బాప్ దాదా యొక్క అతి ప్రియమైన, అతి మధురమైన పిల్లలందరికీ బాప్ దాదా ఇదే సూచనను ఇస్తున్నారు - "ఇప్పుడు మీ ఈ బ్రాహ్మణ జీవితములో అమృతవేళ నుండి మొదలుకుని రాత్రి వరకు పొదుపు ఖాతాను పెంచండి, జమ ఖాతాను పెంచండి." ప్రతి ఒక్కరూ తాము చేసే కార్యము

అనుసారంగా తమ ప్లాన్ ను తయారుచేసుకోండి, బ్రాహ్మణ జీవితములో ఏయే ఖజానాలైతే లభించాయో, ఆ ప్రతి ఖజానాకు యొక్క పొదుపు ఖాతాను మరియు జమ ఖాతాను పెంచండి ఎందుకంటే బాప్ దాదా ఈ రోజు ఈ సంవత్సరము యొక్క చివరిలో నలువైపులా ఉన్న పిల్లల యొక్క రిజల్టును చూసారు. ఏం చూసారు, తెలిసిపోయింది కదా. టీచర్లకు కూడా తెలిసిపోయింది. డబుల్ విదేశీయులకు కూడా తెలిసిపోయింది. మహారథులకు కూడా తెలిసిపోయింది. జమ ఖాతా ఎంతగా ఉండాలో అంతగా... ఏమని చెప్పాలి? మీరు స్వయమే చెప్పండి, ఎందుకంటే బాప్ దాదాకు తెలుసు - సర్వ ఖజానాలను జమ చేసుకునే సమయము కేవలం ఇప్పుడు ఈ సంగమయుగమే. ఈ చిన్నని యుగములో ఎంతగా జమ చేసుకుంటారో దాని అనుసారముగానే మొత్తము కల్పమంతా ప్రారబ్ధాన్ని ప్రాప్తి చేసుకుంటూ ఉంటారు. మీ అందరి స్లోగన్ ఉంది కదా - ఏం స్లోగన్ ఉంది? ఇప్పుడు కాకపోతే... తరువాత ఏంటి? ''ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదు''. ఈ స్లోగన్ బుద్ధిలోనైతే చాలా బాగా గుర్తుంది. కానీ మనసులో, స్మృతిలో మర్చిపోతారు కూడా, గుర్తుంటుంది కూడా. అన్నింటికంటే అతి పెద్ద ఖజానాలు, ఈ బ్రాహ్మణ జీవితములోని శ్రేష్ఠతకు ఆధారము - సంకల్పాల ఖజానా, సమయము యొక్క ఖజానా, శక్తుల ఖజానా, జ్ఞాన ఖజానా, ఇకపోతే స్థూల ధనము యొక్క ఖజానా అయితే మామూలు విషయమే. కనుక బాప్ దాదా చూసారు, బ్రాహ్మణులైన మీరు ప్రతి ఒక్కరూ ఎంతగా శ్రేష్ఠ సంకల్పాల ఖజానా ద్వారా స్వయాన్ని మరియు సేవను శ్రేష్ఠంగా చేయగలుగుతారు అన్న విషయములో ఇప్పుడు మరింత అండర్ లైన్ చేయవలసి ఉంటుంది.

బ్రాహ్మణులైన మీ యొక్క ఒక్క శ్రేష్ఠ సంకల్పములో, శుభ సంకల్పములో ఎంతటి శక్తి ఉందంటే, దాని ద్వారా మీరు ఆత్మలకు ఎంతో సహయోగాన్ని ఇవ్వగలరు. సంకల్ప శక్తి యొక్క మహత్వాన్ని ఇప్పుడు ఇంకా ఎంత కావాలంటే అంత పెంచుకోగలరు. సైన్స్ సాధనమైన రాకెట్ ను, దూరంలో కూర్చుని ఉన్నా, ఎక్కడికి కావాలంటే అక్కడికి, ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ స్థానానికి చేర్చాలనుకుంటే ఆ స్థానానికి ఒక్క క్షణములో చేర్చగలరు అన్నప్పుడు మీ శుభ, శ్రేష్ఠ సంకల్పాల ముందు ఈ రాకెట్ ఎంత! రిఫైన్ (మెరుగైన) విధితో కార్యములో వినియోగించి చూడండి, మీ విధితో లభించే సిద్ధి చాలా శ్రేష్ఠమైనది. కానీ ఇప్పుడు అంతర్ముఖత యొక్క భట్టీలో కూర్చోండి. కనుక ఈ కొత్త సంవత్సరములో మీకు మీరే సర్వ ఖజానాలకు సంబంధించి పొదుపు స్కీమ్ ను తయారుచెయ్యండి, జమ ఖాతాను పెంచండి. మొత్తం రోజంతటిలో మీరు స్వయమే మీ కోసం అంతర్ముఖతా భట్టి కొరకు సమయాన్ని ఫిక్స్ చేసుకోండి. మీకు మీరే చెయ్యగలరు, ఇది ఇతరులు మీ కోసం చెయ్యలేరు.

బాప్ దాదా ప్రత్యక్షతా సంవత్సరము కంటే ముందు ఈ సంవత్సరాన్ని ''సఫలతా భవ సంవత్సరము'' అని అంటారు. సఫలతకు ఆధారము ప్రతి ఖజానాను సఫలం చేసుకోవటము. సఫలము చెయ్యండి, సఫలతను ప్రాప్తి చేసుకోండి. సఫలత ప్రత్యక్షతను స్వతహాగానే ప్రత్యక్షము చేస్తుంది. వాచా సేవను చాలా బాగా చేసారు కానీ ఇప్పుడు సఫలతా వరదానము ద్వారా బాబా యొక్క, స్వయము యొక్క ప్రత్యక్షతను సమీపంగా తీసుకురండి. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ జీవితములో సర్వ ఖజానాల సంపన్నత అనేది ఆత్మలకు అనుభవమవ్వాలి. ఈ రోజుల్లోని ఆత్మలు మీ అనుభవీ మూర్తి ద్వారా అనుభూతి చెయ్యాలని కోరుకుంటున్నారు. వినడం తక్కువ వినాలనుకుంటున్నారు, అనుభూతి ఎక్కువ కోరుకుంటున్నారు. ''అనుభూతికి ఆధారము - ఖజానాల జమ ఖాతా''. ఇప్పుడు మొత్తము రోజంతటిలో మధ్యమధ్యలో మీ ఈ చార్టును చెక్ చేసుకోండి - సర్వ ఖజానాలను ఎంత జమ చేసుకున్నాను? జమ ఖాతాను తియ్యండి, లెక్కాపత్రాన్ని తియ్యండి. ఒక్క క్షణములో ఎన్ని సంకల్పాలు నడుస్తాయి? సంకల్పాల వేగము ఫాస్ట్ గా ఉంటుంది కదా. ఎన్ని సఫలమయ్యాయి, ఎన్ని వ్యర్థమయ్యాయి? ఎన్ని సమర్థముగా ఉన్నాయి, ఎన్ని సాధారణముగా ఉన్నాయి? చెక్ చేసుకునే మెషీన్ అయితే మీ వద్ద ఉంది కదా లేక లేదా? అందరి వద్ద చెకింగ్ మెషీన్ ఉందా? టీచర్ల వద్ద ఉందా? మీ సెంటర్లలో ఏ విధంగా కంప్యూటర్, ఈ-మెయిల్ ఉన్నాయో అలా ఈ చెకింగ్ మెషీన్ ఉందా? డబుల్ విదేశీయుల వద్ద ఉందా? ఆ మెషీన్ పని చేస్తుందా లేక ఆగిపోయి ఉందా? పాండవుల వద్ద చెకింగ్ మెషీన్ ఉందా? అందరి వద్దా ఉంది, ఎవరి వద్దనైనా లేకపోతే అప్లికేషన్ పెట్టండి. ఎక్కడైనా ఆఫీసు తెరిచేటప్పుడు ముందే ఆలోచిస్తారు కదా, ఆఫీసు తెరిచే కంటే ముందు ఈ రోజుల్లో కంప్యూటర్ కావాలి, ఈ-మెయిల్ కావాలి, టైప్ మెషీన్ కావాలి, కాపీలు తీసే మెషీన్ కావాలి. కావాలి కదా? మరి బ్రాహ్మణ జీవితములో, మీ హృదయము అనే ఆఫీసులో ఈ అన్ని మెషీన్లు ఉన్నాయా, లేవా?

బాప్ దాదా ఇంతకుముందు కూడా వినిపించారు - బాప్ దాదా వద్దకు నేను ఎవర్రెడీగా ఉన్నాను అని చెప్పడానికి ప్రకృతి కూడా వస్తుంది, సమయము కూడా బ్రాహ్మణులు సిద్ధముగా ఉన్నారా అని బ్రాహ్మణులను పదే-పదే చూస్తూ ఉంటుంది, పదే-పదే బ్రాహ్మణుల చుట్టూ తిరుగుతుంటుంది. మరి బాప్ దాదా ప్రశ్నిస్తున్నారు, చేతులైతే చాలా బాగా

ఎత్తుతారు, బాప్ దాదా కూడా సంతోషిస్తారు. ఇప్పుడు ఎలా ఎవరెడీగా అవ్వండంటే - ప్రతి సంకల్పము, ప్రతి క్షణము, ప్రతి శ్వాస ఏదైతే గడిచిందో, అది వాహ్, వాహ్ అనే విధంగా ఉండాలి. వై (ఎందుకు) అన్నట్లు ఉండకూడదు, వాహ్ వాహ్ అనే విధంగా ఉండాలి. ఇప్పుడు ఒక్కో సమయములో వాహ్ వాహ్ అన్నట్లు ఉంటుంది, ఒక్కో సమయములో వాహ్ అని అనేందుకు బదులుగా వై (ఎందుకు) అన్నట్లు అయిపోతుంది. ఒక్కో సమయములో బిందువు పెడతారు, ఒక్కో సమయములో ప్రశ్నార్థకపు గుర్తు లేక ఆశ్చర్యార్థక గుర్తు పడుతుంది. మీ అందరి మనసు కూడా వాహ్ అని అనాలి మరియు ఎవరి సంబంధ-సంపర్కములోకి వచ్చినా, అది బ్రాహ్మణులు కావచ్చు లేక సేవ చేసేవారు కావచ్చు, అందరి నుండి వాహ్! వాహ్! అనే మాట రావాలి. అచ్ఛా!

ఈ రోజు గ్రేట్-గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అయిన బ్రహ్మాబాబాకు ఒక శుభ ఆశ ఉంది. బ్రహ్మాబాబా అన్నారు, నా గ్రేట్ గ్రేట్ గ్రాండ్ సన్స్ కు విశేషంగా ఒక మాట చెప్పాలి, అదేమిటి? అదేమిటంటే, సదా ప్రతి బిడ్డ ముఖముపై, సదా ఒకటేమో ఆత్మికతతో కూడిన చిరునవ్వు ఉండాలి, విన్నారా! చెవులు బాగా తెరుచుకుని వినండి. రెండవది - నోటిలో సదా మధురత ఉండాలి. ఒక్క మాట కూడా మధురత లేకుండా ఉండకూడదు. ముఖముపై ఆత్మికత ఉండాలి, నోటిలో మధురత ఉండాలి మరియు మనసు-బుద్ధిలో సదా శుభ భావన, దయాహృదయ భావన, దాతాతనపు భావన ఉండాలి. ప్రతి అడుగులో ఫాలో ఫాదర్ చెయ్యాలి. మరి ఇది చెయ్యగలరా? టీచర్లు ఇది చెయ్యగలరా? యువత చెయ్యగలరా? (జ్ఞాన సరోవర్ లో దేశ-విదేశాలకు చెందిన యువత యొక్క రిట్రీట్ జరుగుతూ ఉంది). బాప్ దాదా వద్దకు యూత్ గ్రూప్ యొక్క రిజల్టు చాలా మంచిగా వచ్చింది. పదమాల రెట్లు అభినందనలు. మంచి రిజల్టు. అనుభవం కూడా బాగా చేసారు, బాప్ దాదా సంతోషించారు. బాప్ దాదా అనుభవాలు కూడా విన్నారు. ఇతరులు వినిపించగా విన్నది కాదు, డైరెక్టుగా బాప్ దాదా మీ అనుభవాలను విన్నారు, కానీ ఇప్పుడు ఈ అనుభవాలను అమర భవ అనే వరదానముతో అవినాశీగా ఉంచుకోండి. ఏది ఏమైనా కానీ, మీ ఆత్మిక అనుభవాలను సదా ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. వాటిని తగ్గించకండి. మూడు నెలల తర్వాత మధుబన్ కు వచ్చినా, రాకపోయినా, మూడు నెలల తర్వాత విదేశాల నుండైతే రారు కానీ మీ అకౌంట్ ను పెట్టుకోండి మరియు దానిని బాప్ దాదా వద్దకు పంపించండి, బాప్ దాదా రైట్ పెడతారు లేదా ఎలా ఉంటే ఆ పర్సెంటేజ్ ఇస్తారు. సరేనా? అయితే, ఒక్క చేతితో చప్పట్లు కొట్టండి. అచ్ఛా!

ఈ రోజు శుభాకాంక్షల రోజు కావున బాప్ దాదా ఇంకొక శుభవార్తను విన్నారు మరియు చూసారు కూడా. చిన్న-చిన్న పిల్లలు కిరీటధారులై కూర్చున్నారు. మీకైతే కిరీటము లభిస్తుంది, వీరికి ఇప్పుడే లభించేసింది. లేచి నిలబడండి. చూడండి, కిరీటధారుల గ్రూప్ ను చూడండి. పిల్లలంటే సదా సత్యమైన మనస్సు కలిగినవారు. సత్యమైన మనసు కలవారే కదా! మంచిది, పిల్లల రిజల్టును కూడా బాప్ దాదా మంచిగా చూసారు. అభినందనలు. అచ్ఛా!

డబల్ విదేశీయులు:- వీరి ఉత్తరాలను మరియు చీటీలను కూడా చూసాము. ఉల్లాసముతో కూడిన చీటీలు. కానీ ఒక విషయాన్ని బాప్ దాదా చూసారు, అది కొన్ని-కొన్ని చీటీలలో ఉంది. కొందరు చాలా ఉల్లాస-ఉత్సాహాలతో పరివర్తనను కూడా వ్రాసారు, ఉల్లాసాన్ని కూడా వ్రాసారు, కానీ కొందరు కాస్త తమ నిర్లక్ష్యాన్ని చూపించారు. నిర్లక్ష్యులుగా ఎప్పుడూ అవ్వకండి. అలర్ట్ గా ఉండాలి. బాప్ దాదాకు ఒకటేమో నిర్లక్ష్యము మంచిగా అనిపించదు, రెండవది నిరాశకు లోనవ్వడం మంచిగా అనిపించదు. ఏం జరిగినా కానీ పెద్ద మనసు పెట్టుకోండి. నిరాశకు లోనైన హృదయము చిన్న మనసుగా ఉంటుంది, సంతోషకరమైన హృదయముంటే పెద్ద మనసు ఉంటుంది. కనుక నిరాశాపరులుగా అవ్వకండి, నిర్లక్ష్యులుగా అవ్వకండి. ఉల్లాస-ఉత్సాహాలతో సదా ఎగురుతూ ఉండండి. బాప్ దాదాకు డబుల్ విదేశీయులపై కోటాను కోట్ల ఆశలు ఉన్నాయి. డబుల్ విదేశీయులు తమ సత్తాను ఎలా చూపిస్తారంటే, దానిని చూసి ఇండియాలోని ఆత్మలు ఆశ్చర్యచకితులైపోతారు. రాబోతుంది, ఆ రోజు కూడా రాబోతుంది, త్వరలోనే రాబోతుంది. రాబోతుంది కదా? ఆ రోజు రాబోతుంది కదా? వస్తుందా ఆ రోజు? (త్వరత్వరగా వస్తుంది) హా జీ అనైతే చెప్పండి. బాప్ దాదా ముందుగానే అభినందనల పళ్ళాలను నింపి ఇస్తున్నారు. ఇంతటి ధైర్యాన్ని బాప్ దాదా డబుల్ విదేశీయులలో చూస్తున్నారు, అంతే కదా? విదేశాలపై చాలా ఆశలు ఉన్నాయి. మంచిది. యువత కూడా బాగున్నారు, ప్రవృత్తిలోనివారు కూడా చాలామంది ఉన్నారు, కుమారీలు కూడా చాలామంది ఉన్నారు, అద్భుతమే అద్భుతము. సరేనా? సింధీ పరివారము వారు చెప్పండి, ఏ అద్భుతాన్ని చేస్తారు? నిమిత్తమాత్రముగా సింధీ వారు కానీ వాస్తవానికి బ్రాహ్మణులు. ఏం చేస్తారు, చెప్పండి? (బాబా పేరును ప్రసిద్ధం చేస్తాము) ఎప్పుడు చేస్తారు? (ఈ సంవత్సరములో) మీ నోట్లో గులాబ్ జామ్. మీరు ధైర్యం కలవారు. (మీ వరదానము మాకు తోడుగా ఉంది) వరదాతయే తోడుగా ఉన్నప్పుడు ఇక వరదానము ఉండటము ఏమంత పెద్ద విషయము. అచ్ఛా!

ఎవరెవరైతే ఈ కల్పములో మొదటిసారి వచ్చారో వారు లేచి నిలబడండి. ఎవరైతే మొదటిసారి వచ్చారో, ఆ పిల్లలతో బాప్ దాదా అంటున్నారు - మీరు వచ్చింది వెనుక కానీ మీరు వెళ్ళాల్సింది ముందుకు, మీరు ఎంత ముందుకు వెళ్ళండంటే అందరూ మిమ్మల్ని చూసి సంతోషపడాలి మరియు అందరి నోటి నుండి అద్భుతము, అద్భుతము, అద్భుతము అన్న మాటే రావాలి. అంతటి ధైర్యము ఉందా? మొదటిసారిగా వచ్చినవారిలో ధైర్యము ఉంది కదా! కొత్త సంవత్సరాన్ని జరుపుకునేందుకు వచ్చారు, మరి కొత్త సంవత్సరములో ఏదైనా అద్భుతాన్ని చేస్తారు కదా! అయినా కూడా బాప్ దాదాకు పిల్లలందరూ అతి ప్రియమైనవారు. అయినా చాలా తెలివైన పని చేసారు, టూ లేట్ కంటే ముందే వచ్చేసారు. ఇప్పుడు ఎంతైనా ఈ హాల్ లో కూర్చోవటానికి సీట్ అయితే దొరికింది కదా! ఉండటానికి మంచమో, నేలో లభించింది కదా! ఎప్పుడైతే టూ లేట్ అన్న బోర్డు పెట్టబడుతుందో అప్పుడిక క్యూలో నిలబెట్టాల్సి ఉంటుంది, అందుకే మంచి సమయములో బాప్ దాదాను గుర్తించారు, తెలివైన పని చేసారు. అచ్ఛా!

విశ్వములోని నలుమూలలలో ఉండే సర్వ సఫలతామూర్తులైన పిల్లలకు, అన్నింటినీ సఫలము చేసే తీవ్ర పురుషార్థీ పిల్లలకు, సదా తమ అకౌంట్ ను చెక్ చేసుకుని చెకర్లు (పరిశీలకులు)గా మరియు భవిష్య మేకర్లుగా అయ్యే అటువంటి శ్రేష్ఠ ఆత్మలకు, సదా తమ ప్రతి అడుగులో బాబాను ప్రత్యక్షము చేసే గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ యొక్క సర్వ గ్రాండ్ సన్స్ కు బాబా మరియు దాదా యొక్క చాలా, చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు, అభినందనలు మరియు నమస్తే.

బాప్ దాదా దేశ-విదేశాలలోని పిల్లలందరికీ కొత్త సంవత్సరము యొక్క శుభాకాంక్షలను తెలిపారు

నలువైపులా ఉన్న సఫలతా సితారలకు, పాత సంవత్సరం యొక్క వీడ్కోలు మరియు కొత్త సంవత్సరం యొక్క అభినందనల సంగమ సమయానికి, ఈ సంగమ సమయములో వీడ్కోలు కూడా, శుభాకాంక్షలు కూడా. సదా సఫలురుగా ఉన్నారు మరియు సఫలురుగా ఉంటారు. ఎప్పుడూ కూడా అసఫలత యొక్క నామ-రూపాలు ఉండవు. మీరు బాప్ దాదాకు అతి సికీలధే, అతి ప్రియమైనవారు, అతి మధురమైనవారు, కంటి వెలుగులు. అందరూ నంబర్ వన్ గా అవ్వాల్సిందే, ఈ దృఢ సంకల్పముతో ప్రతి అడుగు బాబా సమానంగా వేస్తూ ఉండండి. పదమాల రెట్లు, కోటాను కోట్ల రెట్లు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాప్ దాదా యొక్క చాలా-చాలా అమూల్యమైన డైమండ్ లకు డైమండ్ మార్నింగ్, డైమండ్ మార్నింగ్, డైమండ్ మార్నింగ్. ఓం శాంతి.

వరదానము:- సేవ యొక్క ఉల్లాస-ఉత్సాహాల ద్వారా రక్షణను అనుభవం చేసే మాయాజీత్ భవ

ఏ పిల్లలైతే స్థూల పనులతో పాటుగా ఆత్మిక సేవ కోసం పరుగులు పెడతారో, ఎవర్రెడీగా ఉంటారో, వారికి ఈ సేవ యొక్క ఉల్లాస-ఉత్సాహాలు కూడా రక్షణకు సాధనంగా అవుతాయి. ఎవరైతే సేవలో నిమగ్నమై ఉంటారో, వారు మాయ నుండి రక్షింపబడి ఉంటారు. వీరికి తీరిక లేదు అని మాయ కూడా గమనించి తిరిగి వెళ్ళిపోతుంది. ఏ పిల్లలకైతే తండ్రి మరియు సేవ పట్ల ప్రేమ ఉందో, వారికి ఎక్స్ట్రా ధైర్యము యొక్క సహాయము లభిస్తుంది, దాని ద్వారా వారు సహజంగానే మాయాజీతులుగా అయిపోతారు.

స్లోగన్:- జ్ఞానాన్ని మరియు యోగాన్ని తమ జీవితము యొక్క నేచర్ (స్వభావము)గా చేసుకున్నట్లయితే పాత నేచర్ మారిపోతుంది.

సూచన:- ఈ రోజు నెలలోని మూడవ ఆదివారము, అంతర్జాతీయ యోగ దివసము, బ్రాహ్మణ పిల్లలందరూ సంగఠిత రూపములో సా. 6.30 నుండి 7.30 గం. ల వరకూ విశేషంగా సంతుష్టమణులుగా అయ్యి వాయుమండలములో సంతుష్టతా కిరణాలను వ్యాపింపజేయండి. అసంతుష్ట ఆత్మలకు సంతుష్టంగా ఉండే శక్తిని ఇవ్వండి, మనసా సేవను చెయ్యండి.